క్లుప్తంగా

విద్యార్థుల సూర్య నమస్కారం



సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరంలో రథ సప్తమిని పురస్కరించుకొని విద్యార్థులతో శుక్రవారం సూర్య నమస్కారాలు, యోగా నిర్వహించారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు పొరాళ్ల ధనార్జున, కార్యదర్శి తుకారం, కోశాధికారి సాంబమూర్తి, హెచ్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శాశ్వత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు విశ్వనాథరెడ్డి ఇంటింటా పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస యాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు ఏటూరి మహేష్, నిజాముద్దీన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

గజలక్ష్మికి పూజలు

రాయదుర్గంటౌన్: మల్లాపురం ఇందిరమ్మ కాలనీలో వెలసిన గజలక్ష్మీ దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు చేసి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని దుగ్గిలమ్మ ఆలయం, దండుమారెమ్మ ఆలయాల్లో పూజలు చేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

కణేకల్లు: ఉరవకొండ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు కణేకల్లు ఏఈఈ శంకర్‌నాయక్ తెలిపారు.

నిబంధనలు పాటించాలి



రాయదుర్గం టౌన్: గూడ్స్ రవాణా వాహనదారులు, ద్విచక్రవాహనదారులు, ఇతర వాహనదారులందరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని వాహనదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ

కూడేరు: హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ సిబ్బందికి సూచించారు. శుక్రవారం గొటుకూరు, కమ్మూరు, ఉదిరిపికొండ సచివాలయాల పరిధిలోని గర్భిణులకు కూడేరులోని పీహెచ్‌సీలో వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రచారం

వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ విజయం కోసం పార్టీ గిరిజన విభాగం నేతలు విస్తృత ప్రచారం చేశారు. మండలంలోని కమలపాడుతండా, బోడిసానిపల్లి తండా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎస్టీ విభాగం నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం నాయకులు భీమానాయక్, సుంకేనాయక్, శంకర్ నాయక్, ప్రసాద్‌నాయక్, నాగరాజునాయక్, నారాయణనాయక్, చత్రేనాయక్, కాశీనాయక్, కుమార్ నాయక్,షేకా నాయక్, వెంకటానాయక్ పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు





గోవిందవాడలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, కార్యక్రమానికి హాజరైన ఇళ్ల లబ్ధిదారులు

- నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: అర్హత ఉంటే చాలు..పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి పట్టాలు మంజూరు చేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ దేశంలోనే నంబర్‌వన్ సీఎంగా నిలిచారన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని గోవిందవాడలో 411 మందికి ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఎస్సీ కాలనీ నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం నుంచి వేపమాను కట్ట వరకు 400 కుటుంబాలకు వెళ్లే రస్తా కోసం విరాళం ఇచ్చిన దాతల శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. రస్తా ఏర్పాటు కోరకు తన వంతుగా రూ.2 లక్షల ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఇంటి పట్టాలు ప్రభుత్వ అందజేస్తుందన్నారు. పేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అక్కచెల్లెమ్మలందరూ ఈవిషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, వైఎస్సార్ జగనన్న కాలనీల నిర్మాణంపై అపోహలు వద్దన్నారు. గృహ నిర్మాణాలతో పాటు విద్యుత్, తాగునీరు, రోడ్లు, కాలువలు నిర్మించి కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. పేదలందరికీ ఇళ్లు వస్తాయని, ఏ ఒక్క పేదవాడు ఇల్లు రాలేదని బాధపడాల్సిన అవసరం లేదన్నారు.

టీడీపీ హయాంలో పేదలకు కష్టాలు..

టీడీపీ హయాంలో ప్రతి పథకం అందాలన్నా.. జన్మభూమి కమిటీ ఇళ్ల వద్దకు తిరగాల్సి వచ్చేదని, లేదంటే పచ్చ కండువా కప్పుకోవాల్సి వచ్చేదని మెట్టు అన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలేదని, కేవలం అర్హత ఉంటే ఎంతమందికైనా పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నీలవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, పార్టీ ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు లోకేష్, ఈశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఉషారాణి, వైస్ మాజీ చైర్మన్ యంగ్రకాయల వన్నూరప్ప, కన్వీనర్ ఆలూరు చిక్కన్న, నాయకులు పయ్యావుల సత్యన్న, కోటేశ్వరరెడ్డి, జయరామ్‌రెడ్డి, రామాంజనేయులు, దర్గన్న, రామకృష్ణ, ఆనంద్‌రెడ్డి, వీరన్నగౌడ్, మాబుసాబ్, వెంకటేశులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

- అధికారుల సమీక్షలో ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం: నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సరోజా కాంపౌండ్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఐసీడీఎస్, డ్వామాతో పాటు పలు శాఖల అధికారులతో ఎంపీ కళ్యాణదుర్గం అభివృద్ధిపై చర్చించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులపై ఆరా తీశారు. వేసవిలో నీటి కొరత రానీయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైన గ్రామాలకు వెంటనే రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వీరస్వామి, ఈఈలు ప్రసాద్, చంద్రశేఖర్, డీఈలు రాజన్న, వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి



సేవా వజ్ర, సేవారత్నలుగా ఎంపికైన వలంటీర్లను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ఉరవకొండ సమన్వయకర్త విశ్వ

ఉరవకొండ: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్న వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు సేవా పురస్కారాలు అందించారు. పట్టణంలోని ఐదు సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు పురస్కారాలకు ఎంపికైన వారిని మెడల్, సర్టిఫికెట్లతో సత్కరించారు. సేవా వజ్రగా ఎంపికైన చాకలి రాజశేఖర్, వాల్మీకి భువనేశ్వరి, సేవారత్నలుగా ఎంపికైన తలారి సురేఖ, లావణ్య, కృష్ణప్రసాద్, శ్రీలక్ష్మి, రంగమ్మలకు మాజీ ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు సత్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. వలంటీర్లు అంటే జగనన్న సైనికులని, కరోనా లాంటి విపత్కర పరిస్థితిల్లోనూ సేవలుఅందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికీ వెళ్లి అందించిన ఘనత వారిదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీపార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఎంపీడీఓ అమృతరాజ్, ఈఓఆర్‌డీ చంద్రమౌళి, ఈఓ గౌస్‌సాహెబ్, ముండాసుఓబుళేసు, వన్నూర్‌సాబ్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధం సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి'



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి



సిద్ధం సభకు తరలిరావాలని చేనేత కుటుంబాలను ఆహ్వానిస్తున్న రాష్ట్ర నాయకులు

రాయదుర్గం: రాప్తాడు సమీపంలో ఈ నెల 18న నిర్వహించనున్న సిద్ధం సభకు నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానాలు పెద్ద ఎత్తున తరలిరావాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన నివాసంలో డీ హీరేహాళ్, గుమ్మఘట్ట మండల కన్వీనర్లు ఎం. వన్నూర్‌స్వామి, గౌని కాంతా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, మాజీ జెడ్పీటీసీ వన్నప్పతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హాజరయ్యే ఈ సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గం నలుమూలల నుంచి 10 నుండి 20 వేల మంది తరలివెళ్లేలా ముందస్తు ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇప్పటికే 200 బస్సులు సిద్ధం చేశామన్నారు.

అన్ని వర్గాలనూ చంద్రబాబు దగా చేశాడు..

టీడీపీ అధినేత చంద్రబాబు అన్నీ వర్గాలను దగా చేశాడని మెట్టు విమర్శించారు. రాష్ట్రంలో వెంటిలేటర్‌పై ఉండే పార్టీ టీడీపీ అని, చంద్రబాబు ఒక్కడే పైకి లేపడం చేతకాక చుట్టూ ఉన్న మరో నాలుగైదు పార్టీల సహకారం తీసుకోవాల్సి వస్తోందన్నారు. రాయదుర్గంలో దళితులంతా టీడీపీలో చేరినట్టు కాలవ శ్రీనివాసులు ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టు కాలవ ప్రవర్తిస్తున్నాడన్నారు. అన్నీ వర్గాలు, మతాలకు మేలు చేసే నాయకుడు ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. సంక్షేమం నుంచి రాజ్యాధికారం వరకు దళితుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ మాత్రమేనన్నారు. ఎన్ని ప్రలోబాలు పెట్టినా ఆ వర్గాల ఓట్లు రాబట్టుకోవడం సులభం కాదనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్రవన్నూర్ ఎంపీటీసీ అరణ్ పాల్గొన్నారు.

వజ్రకరూరు: ఈనెల 18న రాప్తాడులో జరుగనున్న సిద్ధం సభకు వేలాదిగా తరలిరావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 18న జరుగనున్న సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా కార్యదర్శి డిష్ సురేష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎస్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, కోశాధికారి మధురెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి వీరభద్ర గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి సామానాయక్, సర్పంచులు లక్ష్మయ్య, సుంకులమ్మ, నాయకులు ఛాయాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సిద్ధం సభను విజయవంతం చేద్దాం అని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమయ్యారు. సీనియర్ నాయకులు సోమనాథ రెడ్డి , శెట్టూరు తిప్పేస్వామి హాజరై మాట్లాడారు. రాప్తాడు సమీపంలో ఆదివారం జరగబోవు సిద్ధం సభకు నాయకులు ,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , మండల కన్వీనర్ బసవరాజు , మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మండల యూత్ కన్వీనర్ రాము , వైస్ ఎంపీపీ వెంకటేష్ నాయక్, నాయకులు గంగాధరప్ప , ఎరడికెర ఎర్రిస్వామి, ఎల్లప్ప ,దేవపుత్ర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: రాప్తాడు వద్ద ఆదివారం నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీ పెద్దన్నలు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. సభకు మండలం నుంచి సుమారు 50 బస్సులను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విడపనకల్లు: ఈనెల18న రాప్తాడు వద్ద జరగనున్న సిద్ధంసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని వైఎస్సార్ సీపీ నాయకులు మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వీరశైవ లింగాయతీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దండిన శివానంద, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, ప్యాపిలి నాగరాజు, సర్పంచులు రాజశేఖర్, కేశన్న, రామాంజనరెడ్డి, శర్మస్, దాసరి వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: ఈ నెల 18న రాప్తాడులో నిర్వహించనున్న సిద్ధం సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంపీపీ నారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం తన చాంబర్‌లోఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఈనెల 18న రాప్తాడు వద్ద జరగనున్న సిద్ధం సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని చేనేత విభాగం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో చేనేత విభాగం పట్టణ కన్వీనర్ కొత్తపల్లిహరి ఆధ్వర్యంలో చేనేత విభాగం రాష్ట్ర నాయకులు చందా చంద్రమ్మ, గట్టు ఎర్రిస్వామి, చెంగల మహేష్, ఎంసీ నాగభూషణం , మిడతల చంద్రమౌళి చేనేత కుటుంబాల ఇళ్లకు వెళ్లి సిద్ధం సభకు ఆహ్వానించారు. కార్యక్రమంలో చేనేత విభాగం నాయకులు కాసుల ఆంజనేయ ప్రసాద్, బీరేశివ, నిమ్మల వెంకటరమణ, కామార్తి ఎర్రిస్వామి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

ఉరవకొండ: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో రథ సప్తమి వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈవేడకల్లో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భూదేవి, శ్రీదేవి సమేత లక్ష్మీనృసింహుడు విశేషంగా అలంకరించిన వాహనంలో సూర్యప్రభ, హనుమంత, గరుడ వాహనాలపై ఆలయ మాఢ వీధుల్లో ఊరేగించారు. స్వామి వారి వాహన సేవల్లో పెద్ద సంఖ్యలో గోవింద నామస్మరణ జపిస్తు పాల్గొన్నారు. అనంతరం ఉదయం 11:45 గంటలకు అభిజిత్ లగ్నం నందు శ్రీవారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగాయి. ఆలయ అర్చకులు ద్వారకానాథచార్యులు, బాలాజీస్వామి, ఈఓ విజయ్‌కుమార్‌ల సమక్షంలో కల్యాణోత్సవం నిర్వహించారు.



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న స్వామి



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితుడు

పెన్నోబులేసుడికి మాజీ ఎమ్మెల్యే పూజలు..

పెన్నహోబిళంలో రథసప్తమి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఆయన సతీమణి భువనేశ్వరి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మన్ అశోక్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ విజయ్‌కుమార్ స్వామి వారి తీర్థప్రసాదాలు వారికి అందించారు.



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ దంపతులు

కళ్యాణదుర్గం రూరల్: రథసప్తమి సందర్భంగా పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయం సమీపంలో ఉన్న లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి పర్వదినాన శ్రీవారిని సూర్య ప్రభ వాహనంపై పట్టణంలో ఊరేగించారు. ఉదయం 5 గంటల నుంచి స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక అన్నదానం చేశారు.

ఘనంగా కృష్ణదేవరాయల జయంతి

రాయదుర్గంటౌన్: పట్టణంలో కృష్ణ దేవరాయల జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక శ్రీప్రసన్న వేంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాతబస్టాండ్ రాణిఛత్రంలోని కృష్ణ దేవరాయల విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని భంభంస్వామి లేఅవుట్ వద్దనున్న బలిజ సంఘం కల్యాణ మంటపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు టి.రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోదండ సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గిరిధర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కౌన్సిలర్ బండి అజయ్, అలివేలు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేశులు, సంపత్‌కుమారి, పవన్‌కుమార్, మధుసూధన్, విజయ్‌కుమార్, వెంకటస్వామినాయుడు, జకాతికిష్ట పాల్గొన్నారు.



శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బలిజలు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని వినాయకనగర్‌లో విఘ్నేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శ్రీకృష్ణదేవరాయల జయంతి నిర్వహించారు. బలిజసంఘం అధ్యక్షులు పద్మా ఎర్రిస్వామి అధ్యక్షతన రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పద్మా గోవిందు, గాజుల నరసింహులు, గానిగి ఆంజనేయులు, గాజుల వెంకటేశులు, కృష్ణా, పద్మా అనిల్‌కుమార్, శంకర్‌నారాయణ, అంజిత్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుంకులమ్మదేవి జాతర

కణేకల్లు: మండలంలోని మాల్యంలో సుంకులమ్మదేవి జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయంలో ఉదయం అమ్మవారికి అర్చకులు కుంకుమార్చన, మంగళారతి, పంచామృతాభిషేకం, ఆకు పూజ చేశారు. అమ్మవారి ఉత్సవమూర్తిని రథంలో ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి, మాజీ సర్పంచు పాటిల్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఇమామ్, మర్రేగౌడ్ అమ్మవారి రథం వద్ద పూజలు జరిపించారు. కణేకల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, ఎంపీటీసీ పాటిల్ ఉమ, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, గోపులాపురం సర్పంచు ప్రకాష్‌చౌదరి, సొల్లాపురం మాజీ సర్పంచు గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రహమతుల్లా, పాటిల్ భరత్, కరిబసవన్నగౌడ్, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, సోమ లింగారెడ్డి వేమన, గోపాల్, నారాయణస్వామి, రమేష్, సంతోష్, సాధత్, రామకృష్ణ, లోకేష్‌రెడ్డి పాల్గొన్నారు.



పూలకుంట రథోత్సవంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం

గుమ్మఘట్ట: పూలకుంటలో ఆంజనేయస్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో కుంకుమార్చన, ఆకుపూజ, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకం, మహామంగళారతి, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని వీధుల్లో ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, హనుమప్ప, రామప్ప, నింగప్ప, మాజీ సర్పంచ్ ముసలరెడ్డి, వైస్ సర్పంచ్ నగేశ్, తాళ్లకెర వీరభద్రరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆరోగ్య సురక్ష పేదలకు వరం



కంబదూరు మండలం తిమ్మాపురంలో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

కంబదూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలందరికీ వరమని ఎంపీడీఓ సుధాకర్ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. వైద్యులు ఆసియ, ప్రవీణ్‌కుమార్, పవన్‌కుమార్ హెల్త్ క్యాంపునకు వచ్చిన 419 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

శెట్టూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం పేదలకు వరమని ఎంపీడీఓ నరసింహమూర్తి అన్నారు. శుక్రవారం కనుకూరులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్ వేణుకార్తీకేయ, డాక్టర్ తరుణసాయి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈఓఆర్డీ రఘురామరావు, మాజీ సర్పంచ్ హనుమంతగౌడ్, సర్పంచ్ వెంకటేశులు, స్కూల్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, ఎంపీటీసీ ప్రహ్లాద్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ప్రజలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: రంగచేడులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి స్పందన లభించింది. 409 మందికి వైద్య పరీక్షలు చేశారు. పీహెచ్‌సీ వైద్యుడు రమేష్, వైద్యులు సందేశ్‌కుమార్, జ్యోతి, భాస్కర్ వైద్యసేవలు అందించారు. శిబిరాన్ని ఎంపీడీవో గౌరిదేవి సందర్శించారు. సీహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

రాయదుర్గం రూరల్: జుంజురాంపల్లి వేదావతి నది నుంచి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.

బొలెరో వాహనం బోల్తా

కళ్యాణదుర్గం రూరల్: కామక్కపల్లి గ్రామ సమీపంలో బొలెరో వాహనం బోల్తా పడి నలుగురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు.. పేరూరు నుంచి కర్బూజా లోడుతో వస్తున్న బొలెరో కామాక్కపల్లి–బోయలపల్లి మధ్యలో టైరు పేలి అదుపుతప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో కూలీలు తిమ్మరాజు, నారాయణస్వామి, వన్నూర్‌స్వామి, చరణ్ గాయపడ్డారు. వీరిలో తిమ్మరాజు, చరణ్ పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం తీసుకెళ్లారు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కూడేరు: బ్రాహ్మణపల్లి సమీపంలో అనంతపురం–బళ్లారి రహదారిపై అరటి లోడుతో వెళ్తున్న బొలెరో అదుపు తప్పి పక్కనే ఉన్న గుంతలోకి దిగి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి, బోల్తాపడింది. సత్యసాయి జిల్లా ధర్మవరం నుంచి హుబ్లీకి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆకస్మిక మృతి

బెళుగుప్ప: బెళుగుప్ప తండాకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు భీమానాయక్ (75) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. భీమా నాయక్ కుమారుడు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిప్పేస్వామినాయక్, కోడలు జానకీబాయి ఉరవకొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్లు. భీమానాయక్ మృతదేహానికి మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, గ్రామసర్పంచ్ సాలిబాయి, ఉప సర్పంచ్ పాతన్న, ఎంపీటీసీ శకుంతలాబాయి, ఉప కన్వీనర్ కరుణాకర్, గ్రామ కన్వీనర్ పూల ప్రసాద్, తిమ్మారెడ్డి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కూడేరు: మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద శుక్రవారం ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనింది. ఈ ప్రమాదంలో జల్లిపల్లికి చెందిన శివ గాయపడ్డాడు. అనంతపురం నుంచి శివ ద్విచక్ర వాహనంపై సొంత గ్రామానికి వెళ్తున్నాడు. అనంతపురం వైపు ఆటో వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.

సర్వేయర్, సీఎస్‌డీటీ బాధ్యతల స్వీకరణ

కూడేరు: మండల సర్వేయర్ ప్రసాద్, సీఎస్‌డీటీ కనకరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

20న గ్రామ వలంటీర్లకు వందనం

రాయదుర్గం రూరల్: ఈనెల 20న వలంటీర్లకు వందనం కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ అల్లా బకాష్ తెలిపారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు.

ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు ఎంపిక

విడపనకల్లు: విడపనకల్లు మోడల్ స్కూలుకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కీర్తన రాష్ట్ర స్థాయిలో జరిగే ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ శుక్రవారం తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కంబదూరు: మండలంలోని కదిరిదేవరపల్లిలో టీటీడీ నిధులతో నూతనంగా కొల్లాపురమ్మ ఆలయ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు శుక్రవారం భూమి పూజ చేశారు. ఎంపీ తలారి రంగయ్య కృషితో టీటీడీ నుంచి ఆలయానికి రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి.